క్లుప్తంగా

తణుకు మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరమణ


బి.వెంకట రమణ

తణుకు అర్బన్: తణుకు మున్సిపల్ కమిషనర్‌గా బి.వెంకట రమణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తణుకు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న కేటీ సుధాకర్ విజయవాడ కమిషనర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా, కాకినాడ ఆర్డీవోగా విధులు నిర్వర్తించిన వెంకట రమణ తణుకు మున్సిపల్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలి

తణుకు టౌన్: ఈనెల 18వ తేదీన తణుకులో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు కోరారు. బుధవారం ఆయన తణుకు రూరల్ మండలం కొమరవరం, మహాలక్ష్మీ చెరువు, యర్రాయి చెరువు, వేల్పూరు గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామ నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేశ్, యర్రాయి చెరువు సర్పంచ్ పాలా శ్రీను, యర్రాయి చెరువు నాయకులు సత్యనారాయణ, వేల్పూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు చంద్రు శ్యామల, తాడిపర్తి సుజాత, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి సొసైటీల సహకారం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: రైతులు అభివృద్ధి చెందడానికి సొసైటీలు సహాయ, సహకారాలు అందిస్తున్నాయని కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొమ్ముగూడెం సొసైటీ ఆవరణలో 70వ అఖిల భారత సహకార వారోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సహకార సంఘాలు అందిస్తున్న సేవలను రైతులు వినియోగించుకుని, అభివృద్ధి చెందాలన్నారు. తొలుత డిప్యూటీ రిజిస్ట్రార్ కే.వెంకటేశ్వరరావు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించి, వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో గెలుపొందిన ఆరుగురు విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. సొసైటీ సీఈవో సీహెచ్‌వీ.కృష్ణశర్మ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బీవీఆర్‌లో అలరించిన సంగీత, సాంస్కృతిక సమాహారం


మాట్లాడుతున్న బుద్దాల వెంకట రామారావు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని బీవీఆర్‌లో కళాకారులచే జరిగిన నెలవారీ సంగీత, నృత్య, సాహితీ, సాంస్కృతిక సమాహారం అలరించింది. సభాధ్యక్షులుగా బుద్దాల వెంకట రామారావు వ్యవహరించారు. కళాకారులచే ట్రాక్ సింగింగ్, చిన్నారులచే నృత్య ప్రదర్శనలు జరిగాయి. శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం అధ్యక్షుడు జంగా శ్రీనివాస రామ్‌రాయ్‌కు గౌరవ పురస్కారం, గాయకుడు తగరంపూడి దుర్గా వెంకట మురళీకృష్ణకు కళారత్న పురస్కారం, రంగస్థల నటీ ఎం.భానుమతికి ఆర్థిక సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కళాకారులు, సాహితీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి

తణుకు: పదోతరగతి పరీక్షల్లో గత రెండేళ్లలో ఫెయిల్ అయిన విద్యార్థులను తిరిగి జాయిన్ చేసుకునే వారి వివరాలు లేనందున వారిని రెగ్యులర్ విద్యార్థిగా సబ్మిట్ చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం పేర్కొంది. ఈ మేరకు బుధవారం స్థానిక సిటీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడారు. వారిని ఇప్పటికే సప్లిమెంటరీ విద్యార్థులుగా సబ్మిట్ చేసి ఫీజు కట్టినందున వారిని రెగ్యులర్ విద్యార్థులుగా సబ్మిట్ చేసేందుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానంద్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేలపాటి వెంకటరమణ, నల్లజర్ల వెంకటప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డీఆర్‌వీ సత్యనారాయణ, జిల్లా కోశాధికారి బండి ఆంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ శ్రీమన్నారాయణ, తణుకు డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల భరణీకుమార్, వి.ప్రియరామ్ పాల్గొన్నారు.

భవిష్యత్ బాగుండాలంటే జగనే సీఎం కావాలి

- ఉత్సాహంగా తణుకు, తాడేపల్లిగూడెం డివిజన్లల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం
- పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు


తణుకు టౌన్: మండపాక గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రుద్ర ధనరాజు


అత్తిలి: సంక్షేమ పథకాల వివరాలు మహిళలకు తెలియజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


పెంటపాడు: దర్శిపర్రులో గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న నాయకులు


తాడేపల్లిగూడెం రూరల్: సభలో మాట్లాడుతున్న కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్


తాడేపల్లిగూడెం అర్బన్: 9వ వార్డులో సంక్షేమ పథకాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు


ఇరగవరం: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తణుకు అర్బన్: పేదలందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ అన్నారు. తణుకు ఎన్జీవో కాలనీలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న రోజునుంచి జగనన్న పేదవర్గాలకు కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వస్తేనే ఈ పథకాలు మాకు అందుతాయంటూ ప్రజానీకం ముక్తకంఠంతో చెబుతున్నారని తెలిపారు. గత చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సంక్షేమ పట్టికను, పార్టీ జెండాను ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, వార్డు నాయకులు టీవీ రాజశేఖర్, చినమస్తాన్, సూర్యకళ, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

తణుకు టౌన్: రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యపడుతుందని తణుకు మండల ఎంపీపీ రుద్ర ధనరాజు చెప్పారు. బుధవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలోని 2వ సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలని అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన హాజరై ప్రసంగించారు. ఈసమావేశానికి మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేశ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, పైడిపర్రు సొసైటీ అధ్యక్షురాలు వైవీ విజయమూర్తి, ఈవోపీఆర్‌డీ కోటేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి మణికంఠ బాబు, సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు.

కంతేరులో ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఇరగవరం: మండలంలోని కంతేరు సచివాలయంలో వద్ద బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాల బోర్డులను వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ గుడిమెట్ల ఆది లక్ష్మి ఆవిష్కరించారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, గుడిమెట్ల ఆదిలక్ష్మి, ఎంపీపీ అవివేలు మంగ తాయారు, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, ఎంపీటీసీలు ఈవోపీఆర్డీ నరసంహ మూర్తి, అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గ ప్రసాద్, కార్యదర్శులు వంగా రాజు, కొవ్వాసు శకుంతల నాయకులు గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, వీర్రెడ్డి, జేఏసి కన్వీనర్ దినేష్ రెడ్డి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ సహకారం అందించాలి

అత్తిలి: కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ సంపూర్ణ సహకారాలు అందించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. అత్తిలి-4 గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ముందుగా వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ జెండాను మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ ఎగురవేశారు.ఈ సందర్భంగా పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ విద్య, వైద్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడుతూ మంచిపాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి మీరంతా అండగా నిలవాలన్నారు. ఎంపీపీ మక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మక పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, జిల్లా ప్రచార కమిటి అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఎంపీటీసీ సభ్యురాలు రంభ సుజాత, మండల పార్టీనాయకులు రంభ సూరిబాబు, గారపాటి నాగరాజు, కోరుకొల్లు వెంకట్రావు, కంకటాల సతీష్, రంభ రాంబాబు, దాసరి శ్రీను, పెచ్చెట్టి రామకృష్ణ, ఎంపీడీవో అమీలుజమా, తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, సెక్రటరీ సుజాత, ఎమ్మెల్వో వెలగల విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

పెంటపాడు: ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ పట్టం కడదామని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం బుధవారం స్థానిక సచివాలయం వద్ద నిర్వహించారు. మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, గ్రామ సర్పంచ్ భావన ధాన్యలక్ష్మిల అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి హైమావతి, మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని చెప్పారు. ముదునూరులో సమావేశం అనంతరం గృహ సారథులకు బ్యాగులు అందజేశారు. బీసీ సంఘ నాయకులు, ముదునూరు సొసైటీ అధ్యక్షులు బూరాడ శ్రీనివాస్, మండల గృహసారథుల కన్వీనర్ మైలవరపు పెదబాబు, మండల సచివాలయాల కన్వీనర్ మైలవరపు పెదబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు దాసరి ప్రవీణ, దర్శిపర్రు ఎంపీటీసీ సభ్యులు తోట నిరీక్షణరావు, పార్టీ నాయకులు ములగాల బాబ్జి తదితరులు మాట్లాడారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

9వ వార్డులో ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణంలోని 9వవార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ నవరత్నాల పేరుతో పలు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు అందచేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మడమ తిప్పని ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. 9వ వార్డులో జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, బోణం విజయనిర్మల, పత్తి రజని, వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ మేనేజర్ దివ్యకుమారి, ఏఎస్ఓ సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి...సంక్షేమం రెండు కళ్లుగా పాలన

తాడేపల్లిగూడెం రూరల్: అభివృద్ధి... సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని కొండ్రుప్రోలు సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ల పాలనలో దాదాపు రూ.22.61కోట్ల మేర వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క కొండ్రుప్రోలు గ్రామంలోనే జరిగాయన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం ఇలానే కొనసాగాలంటే జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వైఆర్.కిషోర్, గ్రామ నాయకులు బొట్టా గంగారావు, బండి సూర్యగణపతిరావు, కంకట రాజారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్మబంధువులు సేవలు ఆదర్శనీయం



బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: ఆత్మబంధువుల సేవా సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఆత్మబంధువుల సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. మంత్రి కొట్టు మాట్లాడుతూ ఆత్మబంధువుల చేస్తున్న సేవల మాదిరి ఇతరసేవా సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సేవా సంఘం ప్రతినిధులను మంత్రి కొట్టు సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ డీఎం వైఎస్సార్ మూర్తి, గౌరవాధ్యక్షుడు కడియాల పరశురామయ్య, అధ్యక్షుడు వెజ్జుస దుర్గాప్రసాద్, ఎస్ ప్రసాదబాబు, కాకర్ల నవీన్, ఆలపాటి కొండలరావు, కుందేటి మురళీకృష్ణ, పోతినీడి కొండలరావు, సాధనాల త్రిమూర్తులు, ఎస్ఐటి జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


పుట్ట మహాలక్ష్మికి బీమా చెక్కును అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్ : స్థానిక 10వ వార్డుకు చెందిన పుట్ట గెరటరాజు ఈనెల 11వతేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన చెక్కును బాధితుల గృహానికి వెళ్లి రూ. 90వేల చెక్కును బాధితుడి భార్య పుట్ట మహలక్ష్మికి కర్రి భాస్కరరావు అందజేశారు. ఈ సందర్భంగా కర్రి భాస్కరరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన వ్యక్తులు సహజ మరణం సంభవిస్తే ప్రభుత్వం బీమా పథకం ద్వారా లక్ష రూపాయలు అందజేస్తుందన్నారు. అర్హత ఉన్నవారు బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నర్సింహరావు, సచివాలయ సెక్రటరీ జోసెఫ్ కిషోర్, చామన సూర్యచంద్రరావు, కోడే శ్రీనివాస్, ఆలం ధనకొండ, పెనుగొండ ఆంజనేయులు, వాసాబత్తుల సుబ్బారావు, వలంటీర్లు కుమారి, వెంకటలక్ష్మి, షబీనా,మణిరత్నం, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సాముండా


ఏపీ నిట్‌లో బిర్సాముండా జయంతి వేడుకలు

తాడేపల్లిగూడెం: గిరిజనుల హక్కులకోసం , దేశ స్వాతంత్ర్యం కోసం శ్వేతజాతీయులను ఎదిరించి పోరాటం సాగించిన మహోన్నత వ్యక్తి బిర్సాముండా అని ఏపీ నిట్‌లో బుధవారం జరిగిన బిర్సాముండా జయంతి కార్యక్రమంలో రిజిస్ట్రార్ దినేష్ పి.శంకర‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి వలస వాదంపై తిరుగుబాటు చేసి తెల్లదొరల కంటిమీద కునుకులేకుండా చేసిన ఆదివాసీ నాయకుడు ముండా అన్నారు.అలాంటి నాయకుడి గురించి ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. ఆదివాసీలు చదువుకొని విద్యావంతులు కావాలని, వారిలో ఐక్యతను తీసుకొచ్చిన గొప్పవీరుడన్నారు. ఈ కార్యక్రమంలో డీన్‌అకడమిక్ టి.కురుమయ్య, ఆచార్యులు వి.సందీప్, తలారి రేష్మా, వైద్యాధికారి ధర్మతేజ, సాస్ అసిస్టెంటు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వై. జంక్షన్ దుర్గమ్మ హుండీ ఆదాయం రూ. 6.87 లక్షలు

పెంటపాడు: మండలంలోని ప్రత్తిపాడు వై.జంక్షన్‌లో వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ హుండీ బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా సుమారు 4 నెలలకు గాను రూ. 6లక్షల 87 వేల 122 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సైపురెడ్డి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఈవో బి. నీలకంఠం, మొగలపు పార్థసారధి, తాడిపర్తి వీరాస్వామి, ఆలయ కమిటీ సభ్యులు రామచంద్రరావు, శేషగిరి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పై యువత అప్రమత్తంగా ఉండాలి


గ్రంథాలయ వారోత్సవాల్లో మాట్లాడుతున్న గరికిపాటి బాపయ్య శర్మ

తాడేపల్లిగూడెం (టీఓసీ): మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో రెండోవ రోజు బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు ప్రత్తి వీరాస్వామి, విశ్రాంత ఉద్యోగులు గరికిపాటి బాపయ్యశర్మ, ఎస్.సాల్మన్‌రాజు, ఏవీ లక్ష్మణరావు, జాన్‌బాబు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, డి.సోమసుందర్, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తణుకు టౌన్: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రముఖ వైద్యులు నిమ్మగడ్డ అచ్యుతరామయ్య చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాల్లో బాగంగా బుధవారం తణుకులోని పురుషుల జిల్లా శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన డ్రగ్స్ అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో సాహితీ సామ్రాజ్యం అధ్యక్షుడు తాడినాడ భాస్కరరావు, అధికారిణి కాటూరి సుగుణ కుమారి, పాఠకులు పాల్గొన్నారు. వేల్పూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యుడు డాక్టర్ నిమ్మగడ్డ అచ్యుత రామయ్య

అక్షరమే ఆయుధం


అత్తిలి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంఈవో ప్రసాద్

అత్తిలి: అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని, విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో ఎంవీఎల్‌కె ప్రసాద్ అన్నారు. అత్తిలి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎంఈవో ప్రారంభించారు. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థికి పుస్తకం మంచి స్నేహితుడని, నిత్యం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి కృష్ణారావు, హెచ్‌వీ కిశోర్‌బాబు, దానకృష్ణ, పావని, శ్రీదేవి పాల్గొన్నారు. ఆరవల్లి శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎంపీటీసీ సభ్యురాలు దొమ్మేటి రమ్య ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 24న 5వ నేషనల్ సమ్మిట్



బ్రోచెర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : ఈనెల 24న 5వ నేషనల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా ఆసరా సంస్థ అధ్యక్షుడు కొడాలి రమేష్ బుధవారం తెలిపారు. స్థానిక ఆంగ్లో ఇండియన్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏపిజే జాతీయ సభ్యులు దూసనపూడి సోమసుందర్ తో కలిసి 5వ నేషనల్ సమ్మిట్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వినియోగదారులు నష్టపోకుండా ఉండేందుకు అసరా సంస్థ కృషి చేస్తుందన్నారు. కమిటీ ద్వారా వినియోదారుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. దీనికి జాతీయ స్థాయిలో సభ్యులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సత్తిబాబు, శ్రీనివాసరెడ్డి, టి నాగేశ్వరరావు, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ భేరికి తరలిన కార్మికులు

తాడేపల్లిగూడెం (టీఓసీ):విజయవాడలో జరిగిన భారీ బహిరంగ సభకు సీపీఎంకు చెందిన కార్మికులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు సీపీఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. విభజన హామీలు అమలుజేయలేదని, ఉక్కు ఫ్యాక్టరీ నిర్వీర్యం చేస్తున్నారని, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో నడుపుతున్న ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగేశ్వరరావు, కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, శిద్ధిరెడ్డి శేషుబాబు, మడకా రాజు, గల్లు లక్ష్మీ, పుట్టా వేణుగోపాల చౌదరిలు తదితరులు పాల్గొన్నారు.